జింకల శరణాలయంలో దుప్పి మృతి

జన్నారం, నవంబర్ 30 : డివిజన్‌లోని జన్నారం రేంజ్ పరిధిలోని జింకల శరణాలయంలోని చుక్కల దుప్పి మృతి చెందినట్లు ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు తెలిపారు. చుక్కల దుప్పి మృతి చెందిన వార్త గత మూడు రోజులుగా వాట్సాప్‌లో చక్కర్లు కొడుతున్నది. వెంటనే అటవీ అధికారులు అప్రమత్తమై పశువుల డాక్టర్‌ను అక్కడికి తీసుకెళ్లి పంచనామా చేసి, కళేబరాన్ని పూడ్చిపెట్టారు. ఈ ఘటనతో వన్య ప్రాణుల సంరక్షణపై అటవీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.

అనుమానాస్పదంగా మహిళ మృతి

పూస లక్ష్మి (ఫైల్)

మంచిర్యాల అర్బన్, నవంబర్ 30: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గణేశ్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఒంటరి మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పట్టణ సీఐ ప్రమోద్ రావు తెలిపిన వివరాల ప్రకారం కొంత కాలంగా పూస లక్ష్మి (55) ఒంటరిగా నివాసం ఉంటూ కూరగాయలు, బియ్యం వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేది. తన బంధువులు రెండు రోజులుగా ఫోన్ చేయగా లక్ష్మి స్పందించకపోవడంతో అనుమానం వచ్చి ఇంటికి వెళ్లి చూశారు. ఇంటికి తాళం వేసి ఉండడం, ఆ ప్రాంతంలో దుర్వాసన రావడంతో కిటికి తెరిచి ఇంట్లోకి చూడగా బెడ్ మీద లక్ష్మి చనిపోయి ఉండి కుళ్లిపోయిన స్థితిలో ఆమె మృతదేహం కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలను సేకరించారు. లక్ష్మి మృతదేహం ఇంటి లోపల బెడ్ మీద ఉండగా మరో వైపు ఇంటికి బయట డోర్‌కు తాళం వేసి ఉండడంతో హత్య జరిగినట్లు అనుమానంతో ఆ కోణంలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు. కాగా లక్ష్మి వివాహం చేసుకున్న కొద్ది రోజులకే భర్తతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నదని కుటుంబ సభ్యులు తెలిపారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

బెల్లంపల్లి, నవంబర్ 30 : పట్టణంలో కన్నాల రైల్వే స్టే ఓవర్‌బ్రిడ్జి సమీప జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాన్ని తహసీల్దార్ జ్యోత్స్న ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో సిబ్బంది కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు ఆదిలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
BUSINESS OFFER
★బియ్యం, ధాన్యం, వడ్లు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
ఖమ్మం: 91827 77671, 91827 77677

పాఠశాలల బంద్ విజయవంతం

నస్పూర్, నవంబర్ 30 : రాష్ట్రంలోని పలు వసతి గృహాలు, గురుకులాల్లో జరిగిన ఫుడ్ పాయిజన్లకు నిరసనగా విద్యార్థి సంఘాలు ఇచ్చిన ప్రభుత్వ పాఠశాలల బంద్ శనివారం జిల్లాలో విజయవంతమైనట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్, ఏఐఎస్‌బీ కార్యదర్శి సన్నిగౌడ్, యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్తీక్, రాహుల్, విజయ్, కుమార్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, నవంబర్ 30 : రాష్ట్రంలోని గురుకులాలు, పాఠశాలల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్లకు నిరసనగా ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లిలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజవంతమైనట్లు సంఘాల జిల్లా అధ్యక్షులు దాగం శ్రీకాంత్, రెడ్డి చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుందిళ్ల రాంచరన్ సాయి, ఆనీస్, రవి, విజయ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో దుప్పట్లు పంపిణీ చేయాలి

కోటపల్లి, నవంబర్ 30 : చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నందున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ, ఆశ్రమ, సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థిని, విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేయాలని ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమిడి గోపాల్ తెలిపారు. వసతి గృహాల్లో సోలర్ వాటర్ హీటర్లను మరమ్మతు చేసి స్నానాలకు వేడి నీళ్లు అందించాలని, వెంటనే దుప్పట్లు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనపర్తి యువరాజ్, దుర్గం సంతోష్, జాడి నరేందర్, విశ్వనాథ్, గోదారి రమేశ్, కొండగొర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత

కోటపల్లి, నవంబర్ 30 : అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని కోటపల్లి రేంజర్ సదానందం అన్నారు. కోటపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అటవీ సంరక్షణ, వన్యప్రాణుల రక్షణ, అటవీ అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అడవులు నరకడం, వన్యప్రాణులను వేటాడడం, అడవుల్లో విద్యుత్ తీగలు అమర్చడం, అడవుల్లో మంటలు సృష్టించడం, అడవుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం నేరమని తెలిపారు. పక్క జిల్లాలో పెద్దపులి సంచరిస్తున్నందున అడవిలోకి ఎవరూ వెళ్లవద్దని పులి జాడ కనిపిస్తే వెంటనే తమకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో సత్యనారాయణ రెడ్డి, ఏవో సాయి కృష్ణారెడ్డి, డిప్యూటీ రేంజర్ లావణ్య , సిబ్బంది పాల్గొన్నారు.

తాండూర్, నవంబర్ 30 : మాదారం సెక్షన్ పరిధి కిష్టంపేటలో శనివారం రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో అటవీశాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాండూర్ సీఐ కే కుమారస్వామి, మదారం, తాండూర్ బీట్ అధికారులు భాస్కర్, టీ గోపీకృష్ణ వన్యప్రాణుల సంరక్షణ, అడవిలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.

ఆటో డ్రైవర్‌కు ఆర్థికసాయం

జన్నారం, నవంబర్ 30 : మండలంలోని కామన్‌పెల్లిలో నిరుపేద కుంటుంబానికి చెందిన ఆటోడ్రైవర్ కామేర దర్గయ్య ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడని తెలుసుకున్న ఆటో యూనియన్ అధ్యక్షుడు పంబాల నర్సయ్య ఆధ్వర్యంలో రూ.10 వేల నగదుతో పాటుగా నిత్యావసర వస్తువులను వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

కాసిపేట, నవంబర్ 30 : కాసిపేట మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వేల్పుల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కాసిపేట మండల టీఎస్‌యూటీఎఫ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కే రమేశ్, ప్రధాన కార్యదర్శిగా రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సోనేరావు, నవీన్, కోశాధికారిగా పద్మ, కార్యదర్శులుగా అన్నపూర్ణ, భాగ్యలక్ష్మి, కృష్ణ, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సలోచన, సభ్యులుగా సునీల్, వీవోటీటీ కన్వీనర్‌గా నరసింహ, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా సునీతను ఎన్నుకున్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జన్నారం, నవంబర్ 30 :మండలంలో రోటిగూడ, చింతగూడ, మహ్మదాబాద్, కిష్టాపూర్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ప్రారంభించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనుల కు భూమిపూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీవో కార్యాలయంలో సీఎం సహాయనిధి, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఆయన వెంటనే వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగస్వాములవ్వాలి

మంచిర్యాల అర్బన్, నవంబర్ 30 : జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రెండు డిసెంబర్ నుంచి ప్రారంభమవుతున్న సర్వే కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ తెలిపారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

దండేపల్లి, నవంబర్ 30 : రెబ్బనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అండర్-17 బాయ్స్ గర్ల్స్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. ఎంపికైన జట్టును ఒడిషాలో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటుందనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, డీఈవో యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్, నవంబర్ 30: నస్పూర్ మున్సిపాలిటీలో 11, 18, 19, 21 వార్డుల్లో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుర్మిల్ల వేణు, మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ యూత్ డే పోస్టర్ల విడుదల

నస్పూర్, నవంబర్ 30 : హైదబాద్‌లో డిసెంబర్ 3న నిర్వహించే తెలంగాణ యూత్ డే సదస్సు పోస్టర్లను శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో విద్యార్థి జన సమితి నాయకులు, యువజన సమితి నాయకులు విడుదల చేశారు. మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా నిర్వహించే సదస్సు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్‌కుమార్, నాయకులు సమ్మయ్య, శ్రీధర్, వినయ్, శ్రీజ , రమ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సెక్యూరిటీ గార్డుల చేయూత

మందమర్రి, నవంబర్ 30: ఇటీవల అనారోగ్యంతో మరణించిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు రౌతు శ్రీకాంత్ కుటుంబానికి మందమర్రి ఏరియా సెక్యూరిటీ విభాగం అధికారులు, సెక్యూరిటీ గార్డులు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఆర్థిక చేయూతను అందించారు. అధికారులు, సింగరేణి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు విరాళాలుగా సేకరించిన రూ.88,500 శనివారం సెక్యూరిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి ఎన్.రవి, సీనియర్ పీవో కార్తిక్, కార్యాలయ సూపరింటెండెంట్ మద్దెల శంకర్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ సుంకరి రమేశ్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ బట్టారి చంద్రమౌళి, యూనియన్ ప్రతినిధులు సంజీవ్, చారి, జంగ శ్రీనివాస్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్ వైజర్లు శ్రీకాంత్, తిరుపతి, సతీశ్, ఎస్ అండ్ పీసీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థికి విద్యుత్ షాక్

హాజీపూర్, నవంబర్ 30 : ముల్కల్ల గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల (బాలుర)లో పదో తరగతి చదువుతున్న సంకీర్తన్ శనివారం విద్యుత్ షాక్ గురయ్యాడు. పాఠశాలలో టీవీలో సినిమాను ప్రదర్శించారు. సినిమా ప్రదర్శన అనంతరం ప్రొజెక్టర్ ప్లగ్ తీస్తుండగా విద్యుత్ షాక్ తగిలి కిందపడిపోయాడు. అక్కడ ఉన్న పాఠశాల సిబ్బంది పట్టించుకోకపోవడంతో తోటి విద్యార్థులు ఆందోళన చేయడంతో హుటాహుటిన మంచిర్యాలలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్సను అందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతన్నట్లు వైద్యులు తెలిపారు.

పులి దాడిలో ఇంకెంత మంది ప్రాణాలు పోవాలి?

- ఇంకెప్పుడు రక్షణ కల్పిస్తారు
- నిరక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలి
- సీపీఎం, బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

కాగజ్‌నగర్, నవంబర్ 30 : 'పెద్ద పులి దాడిలో ఇంకెంత మంది ప్రాణాలు పోవాలి? ఇంకెప్పుడు ప్రజలకు రక్షణ కల్పిస్తారు?' అని అటవీ శాఖ అధికారులను సీపీఎం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా నాయకులు పశ్నించారు. సిర్పూర్ (టీ) మండలంలోని దుబ్బగూడకు చెందిన రౌతు సురేశ్ చేనులో పత్తి ఏరుతుండగా శనివారం పెద్దపులి దాడి చేయడంతో చికిత్స నిమిత్తం కాగజ్‌నగర్‌లోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. బాధితుడిని దవాఖానలో పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లా అటవీ శాఖ అధికారులు ఉన్నతాధికారుల మెప్పు పొందడం కోసం పెద్ద పులులను పట్టుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం పులిదాడిలో కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన వివాహిత మహిళ మృతి చెందినప్పటికీ అటవీ శాఖ అధికారుల్లో చలనం లేదని అసహనం వ్యక్తం చేశారు. పెద్దపులి దాడిలో గాయపడిన రైతుకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గేషియా, 5 ఎకరాల సాగు భూమి, కుటుంబంలో ఒకరికి అటవీ శాఖలో ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేలా జీవో తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, సీపీఎం సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, సీపీఎం నాయకుడు సాయి, తదితరులు పాల్గొన్నారు.

దవాఖానలో చికిత్స పొందుతున్న సురేశ్‌ను పరామర్శిస్తున్న సీపీఎం నాయకులు

నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను సస్పెండ్ చేయాలి

కాగజ్‌నగర్, నవంబర్ 30: నిర్లక్ష్యంగా వ్యవహరించిన అటవీ శాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం కన్వీనర్, మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యాంరావు డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి పెద్ద పులి దాడిలో మృతి చెందడంతో శనివారం వారి కుటుంబానికి పరామర్శించి ఓదార్చారు. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే లక్ష్మి మృతి చెందిందని ఈ ఘటన మరువక ముందే మరో రైతుపై పులి దాడి చేసిందన్నారు. పెద్ద పులి దాడుల నుంచి ప్రజలను రక్షించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలు, కూలీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. పులి దాడిలో మృతి చెందిన లక్ష్మి కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఐదెకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి పులిని పట్టుకోవాలన్నారు. లేదంటే రాస్తారోకోలు, రాష్ట్ర వ్యాప్తంగా అటవీ శాఖ కార్యాలయాలు ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు.

పులిని బంధించాలి

కాగజ్‌నగర్, నవంబర్ 30: కాగజ్‌నగర్ పరిధిలో మనుషులపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న పెద్దపులిని వెంటనే బంధించాలని సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, ప్రతినిధులు రమణయ్య, మూర్తి, నర్సయ్య డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ మండలంలోని గన్నారంలో దాడి చేయడంతో మహిళ మృతి చెందిందని, అది మరువక ముందే సిర్పూర్(టీ) మండలంలోని దుబ్బాగూడలో మరో రైతుపై దాడి చేసిన ఘటన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

పులి కదలికపై రైతులకు అవగాహన

కౌటాల, నవంబర్ 30 : కాగజ్‌నగర్, సిర్పూర్ మండలాల్లో వ్యవసాయ కూలీలపై పులి దాడి చేయడంతో అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం ఎఫ్ఎస్వో తులసీదాస్ నాయక్, ఎఫ్‌బీవో టేకం శ్రీదేవి మండలంలోని కనికి, కన్నెపల్లి, బోదంపల్లిలోని రైతులు, ప్రజలకు అవగాహన కల్పించారు. రైతులు, కూలీలు గుంపులుగా వెళ్లాలని, ముందుగా చప్పుడు చేసి పనులు చేపట్టాలని, ఉదయం సాయంత్రం పూట అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దన్నారు.

పులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలి

కెరమెరి, నవంబర్ 30: పులి సంచారంపై ప్రజలు అప్రమత్తం ఉండాలని కెరమెరి ఎఫ్ఆర్వో సయ్యద్ మజారొద్దీన్ అన్నారు. శనివారం మండలంలోని సాంగ్వీ గ్రామంలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎఫ్ఆర్వో మాట్లాడుతూ..పశువుల కాపరులు దట్టమైన అడవుల్లోకి తీసుకెళ్లవద్దని, చేను పనులకు వెళ్లే రైతులు ఉదయం 10 గంటల తర్వాతనే వెళ్లేలా చూడాలని తెలిపారు. సాధ్యమైనంత వరకూ ఒంటరిగా వెళ్లకుండా గుంపులుగా వెళ్లాలని సూచించారు.

కేవీకే కిసాన్‌మేళాపై ప్రచారం చేయాలి

బెల్లంపల్లి, నవంబర్ 30 : బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కిసాన్‌మేళాకు నామమాత్రంగా ప్రచారం చేస్తున్నారని కన్నెపల్లి మండలం ముత్తాపూర్ గ్రామపంచాయతీకి చెందిన రైతు వొడ్నాల పెంటయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. జాతీయ పత్తి పరిశోధన సంస్థ నాగపూర్, వ్యవసాయ సాంకేతిక అనుప్రయోగ పరిశోధన సంస్థ (అటారి జోన్-10) ఆధ్వర్యంలో శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల రైతులకు కృషి విజ్ఞాన కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీఆర్ అటారి జోన్-10 డైరెక్టర్ డాక్టర్ షేక్.ఎన్.మీరా హాజరయ్యారు. కిసాన్ మేళాపై ప్రచారం చేయాలని రైతు పెంటయ్య చేసిన విన్నపానికి షేక్.ఎన్.మీరా స్పందించి ఇక ముందు కిసాన్ మేళా నిర్వహణపై సమాచారం ఇవ్వాలని కేవీకే కోఆర్డినేటర్ శివకృష్ణకు సూచించారు. అనంతరం డిజిటల్ విప్లవం, ప్రకృతి వ్యవసాయం, కొత్త పంటలపై రైతులకు సూచనలు చేశారు. పత్తి ప్రధాన శాస్త్రవేత్త జీ.వీరన్న, అగ్రికల్చర్ ప్రొఫెసర్‌కే.మధుబాబు, ప్రధాన శాస్త్రవేత్త సునీల్ మహాజన్, శాస్త్రవేత్తలు శ్రీధర్ సిద్ధి, వెంకట్రాం, జిల్లా వ్యవసాయాధికారి కల్పన తమ సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను రైతులు సందర్శించారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వద్దు

మంచిర్యాల (ఏసీసీ), నవంబర్ 30: దేశంలో మెజార్టీ వర్గమైన బీసీల ప్రయోజనాలు దెబ్బతీస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జిలాకేంద్రంలో బీసీ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తుల సిదేశ్వర్, సంగెం సూర్యారావు, సాయిని నరేందర్, వడ్డేపల్లి మనోహర్, గుమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలి

దండేపల్లి, నవంబర్ 30 : వంద రోజుల్లో రెగ్యులర్ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేస్తూ శనివారం మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమగ్ర శిక్ష మండల అధ్యక్షుడు చుంచు మల్లేశ్ , ప్రధాన కార్యదర్శి నగేశ్ ఉన్నారు.

గురుకుల సిబ్బందిపై జడ్జి ఆగ్రహం

హాజీపూర్, నవంబర్ 30 : మండలంలోని గుడిపేటలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను శనివారం లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ ఆకస్మిక తనిఖీ చేసి, నిర్వహణ చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట గది అపరిశుభ్రంగా ఉండటం, పక్కనే ఉన్న వాష్ రూమ్‌ల నుంచి దుర్వాసన వస్తుండడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తరగతి గదులు సరిగా లేక పోవడంతో చెట్ల కింద విద్యార్థులు చదువును సాగించడం, రోజువారీగా కోడిగుడ్లను కాంట్రాక్టర్ పంపించక పోవడం వంటి పలు అంశాలు జడ్జి దృష్టికి రావడంతో అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్ల మోటారు చెడిపోయి ఉండడం, నీటి నల్లాలు విరిగిపోయి ఉండడం, బాత్ రూమ్‌లలో నీటి సరఫరా లేక పోవడంతో ట్యాంకర్ ద్వారా నీటిని తెప్పిస్తుండడం, భోజనంలో నాణ్యత పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాలలో నెలకొన్న పూర్తి సమస్యలపై సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు జడ్జి తెలిపారు. జడ్జి వెంట హాజీపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రావ్ దేశ పాండే, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ ఉన్నారు.

గురుకుల పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జడ్జి

నూతన చట్టాలపై అవగాహన ఉండాలి

నూతన చట్టాల పైన ప్రతి ఒక్కరూ అవగాహనను కలిగి ఉండాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. శనివారం మండలంలోని రాపల్లి ప్రభుత్వ పాఠశాలలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్వంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరై మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన చట్టాలపై ప్రజలు అవగాహనను కలిగి ఉండేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్, హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్, న్యాయవాదులు రాజేశ్వర్, రాజేశ్వర్ రావ్, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, నళినీ కాంత్, పాఠశాల విద్యార్థులతో పాటు రాపల్లి గ్రామస్తులు తదితరులున్నారు.

హెచ్ఎంను సస్పెండ్ చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 30: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించకుండా నాసిరకమైన సరుకులు సరఫరా చేస్తున్న కౌటాల మండలం మోగడ్ దగడ్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని డీవైఎఫ్ఐ, టీఏజీఎస్, కేవీపీఎస్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. పాఠశాలలో మెనూ పాటించకుండా కుళ్లిన గుడ్లు, నాసిరకమైన ఆలు గడ్డలు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు గోడిసెల కార్తిక్, మాలశ్రీ, దుర్గం దినకర్ తదితరులు ఉన్నారు.

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

నస్పూర్, నవంబరు 30 : జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-25 జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శనను కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, డీఈవో యాదయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తన, క్రమశిక్షణతో మెలగాలి

- సీనియర్ సివిల్ జడ్జి యువరాజ

ఆసిఫాబాద్, అంబేద్కర్‌చౌక్, నవంబర్ 30: ఖైదీలు సత్ప్రవర్తన క